

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 237 | గురువారం 14 మే 2026 | పేజీలు 8 | వెల : 05

## ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

నిడమర్రు వద్ద కిమ్స్ ఆస్పత్రికి భూమిపూజ, బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాజధాని అమరావతిలో త్వరలోనే 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రాబోతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనికి ఎలాంటి అనుమతులు కావాలన్న త్వరగా ఇస్తామని వెల్లడించారు. మంగళగిరి మండలం నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. అనంతరం బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి - మిగతా3లో



## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- పేపర్ లీక్ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ
- ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు

# అరికట్టాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఏపీలో సైబర్ నేరాల్లో తక్షణ స్పందన, నియంత్రణా వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన సీఎం
- బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు
- గోల్డెన్ అవర్, తదితర అంశాలపై సమాలోచనలు

**అమరావతి**

సైబర్ నేరాల్లో తక్షణ స్పందన-ఏపీలో నియంత్రణా వ్యవస్థపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. ఇతరుల బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు, గోల్డెన్ అవర్, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమాలోచనలు చేశారు. సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి 9.29 లక్షల కాల్స్ బాధితుల - మిగతా3లో

## రైతులకు గుడ్ న్యూస్

- వరి కనీస మద్దతు ధర పెంపు
- క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.72 పెంచి రూ.2,441కి పెంపు
- క్వింటా జొన్న మద్దతు ధర రూ.4,023కు పెంచిన కేంద్రం





## హిందూయిజం ఒక జీవన విధానం

- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు
- సుప్రీంకోర్టు
- హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని వ్యాఖ్య

## పసుపు పండుగకు సిద్ధమవుతున్న

# నెల్లూరు



- 'మహానాడు'కు 400 ఎకరాల్లో ముమ్మరంగా ఏర్పాట్లు
- ఇఫ్కో సెజ్ భూముల్లో ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు టీడీపీ మహానాడు
- నిన్నటి వరకూ చిట్టడవి, నేడు మహా మైదానం
- యుద్ధ ప్రాతిపదికన 400 ఎకరాల చదును

**అమరావతి**

నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక 'మహానాడు' పండుగకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొడవలూరు మండలం రాచర్లపాడు పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూముల్లో ఈ పసుపు పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహా సభలు జరగనున్నాయి. నిన్నటి వరకూ చిట్టడవిగా ఉన్న ఆ ప్రాంతం, నేడు ఒక మహా మైదానంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించే ఈ సభల కోసం పసుపు శ్రేణులు శ్రమిస్తున్నాయి. - మిగతా3లో



## రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

- నీట్ రద్దు వేళ కేజ్రీవాల్ పిలుపు
- మన జెన్-జీ మంత్రులను జైలుకు పంపలేరా
- నీట్-యూజీ పేపర్ లీకేజీపై నిరసనలు తెలపడానికి జెన్-జీ రోడ్లపైకి రావాలి
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే

# నో గ్యాస్ సబ్సిడీ!



- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నుంచి వినియోగదారులకు మెసేజ్
- మే 1 నుంచి కమర్షియల్ గ్యాస్ ధర రూ.993
- గతంలో 'గివ్ ఇట్ అప్' పేరుతో స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకున్న పలువురు

**హైదరాబాద్**

వార్షికాదాయం రూ.10 లక్షలు కన్న ఎక్కువ ఉన్నవారు గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదు. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న గృ హ వినియోగదారులకు ఆయి ల్ మార్కెటింగ్ - మిగతా3లో



## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

- ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- పుదుచ్చేరి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రంగసామి
- రంగసామి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై

# నిఘా ఉంచాలి

- గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నాదెండ్ల
- సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపంతో గ్యాస్ డెలివరీలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం
- కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోంది
- గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలి
- పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలి





**అమరావతి**

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న బ్యాక్‌లాగ్స్‌ను ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనో హర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నుంచి జిల్లాల పౌర సరఫరాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధం, పెట్రోల్ బంకుల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొన్ని జిల్లాల్లో గ్యాస్ బు కింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ము ఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖ పట్నం, గుంటూరు జిల్లాల్లో బ్యాక్‌లాగ్స్ - మిగతా3లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

- టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు- డీఎంకే వాకౌట్
- విజయ్ ప్రభుత్వానికి 144 మంది శాసనసభ్యుల మద్దతు
- విజయ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన 22 మంది సభ్యులు
- బలపరీక్ష సమయంలో వాకౌట్ చేసిన డీఎంకే
- మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ



# ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి, స్కిల్ వర్సిటీకి 23 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్?, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ గంటి హరీష్, పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యసేవలో లక్ష మంది సేవలు అందించే విధంగా తయారు చేయాలని, ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒక్కరు ఇక్కడి నుంచే ఉండాలని అన్నారు. అలానే 1000 మంది ట్రైనీలను సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ కలిసి పని మట్నదలుపెట్టారని తెలిపారు. డిసెంబర్ నాటికి భారత్‌కు క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాకు అమరావతి అవుతుందని రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు అమరావతి నుంచి సరఫరా చేస్తామని వెల్లడించారు. అలానే విదేశాలపై ఆధారపడకుండా అందరూ కరెంట్ ఉత్పత్తి తయారు చేసుకోవాలని అన్నారు. రూ.2.40కే యూనిట్ కరెంట్ ఉత్పత్తి చేస్తున్నామని కరెంట్ ఛార్జీలు తగ్గుస్తున్నామని సీఎం వివరించారు.

### లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

సంపద సృష్టించడం చాలా సులభమని సీఎం అన్నారు. హైదరాబాద్ దేశానికి మెడికల్ హబ్‌గా తయారైందని కొనియాడారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అరాచకం గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. 2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడించారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ ఆపరేషన్‌లు ప్రారంభిస్తుందని అలానే 2028 డిసెంబర్‌లోపు ఫేస్ 1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

"ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకున్నాం. ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయి. వైద్యుల కంటే నర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. యూరియా వేసి పంటలు పండిస్తున్నారు. అందరి ఆరోగ్యం కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. భవిష్యత్తులో వర్క్ ఫ్రం హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. పది కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. ప్రతి ఇంటిపై సోలార్ పెట్టుకోండి విద్యుత్ ఛార్జీలు చెల్లించే అవసరం ఉండదు. సోలార్ ఏర్పాటు చేసుకునేవారికి సబ్సిడీ కూడా అందిస్తున్నాం."– చంద్రబాబు, ముఖ్యమంత్రి

### విశ్వనగరంగా విశాఖ

రాజధానికి భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని ఫేజ్-2కు పిలుపునిస్తే రైతులు ముందుకొచ్చారని సీఎం అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే గొప్పదైన నగరంగా అమరావతి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని విశాఖను విశ్వనగరంగా చేస్తున్నామని వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నామని అక్కడికి అనేక పరిశ్రమలు వస్తున్నాయని వెల్లడించారు. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం, టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ తయారవుతోందని అన్నారు. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ వస్తోందని తెలిపారు. అలానే శ్రీసిటీ ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని సీఎం తెలిపారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని చెప్పారు. ప్రధాని ఇచ్చిన పిలుపుపై యువతలో ఆలోచన రావాలని అలానే మోదీ ప్రకటించిన పొదుపు చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రభుత్వ పరంగా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించడం ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని వివరించారు. అలానే బంగారం ఉత్పత్తి ప్రాజెక్టు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కాబోతోందని సీఎం వెల్లడించారు.

# వైద్యఆరోగ్యశాఖ ప్రక్షాళన...

## 51 మంది డిస్మిస్, 33 మందికి మెమోలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైద్య పరికరాల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, వీటిపై సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న శాఖలో అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య పరికరాల సేకరణలో ఇకపై ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని మంత్రి హెచ్చరించారు. కొనుగోళ్ల ప్రక్రియలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల దగ్గర నుండి డెలివరీ వరకు ప్రతి దశలోనూ పారదర్శకత ఉండాలని, దీని కోసం అత్యాధునిక విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిధులు దుర్వి నియోగం కాకుండా చూడడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది పడుతున్న ఇబ్బందులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపారు. వైద్య సిబ్బందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వీసు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి సౌరభ్ గౌరవ్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఆందోళన చెందకుండా, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టబోయే సాధారణ బదిలీల ప్రక్రియపై మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బదిలీలు ఎటువంటి పైరవీలకు తావులేకుండా, అత్యంత సజావుగా సాగాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా బదిలీల షెడ్యూల్ రూపొందించాలని, ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు కూడా ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

### సొంత వ్యాపకాలతో డ్యూటీలకు గైర్హాజరు

మరో వైపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న 51 మంది వైద్యులను విధుల నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం ఏడాదికిపైగా విధులకు గైర్హాజరవుతున్న వారిని ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా పరిగణించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. అయితే నేరుగా చర్యలు తీసుకోకుండా ముందుగా సంజాయిషీ నోటీసులు ఇచ్చి సమయం కూడా ఇచ్చామని వివరించారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో చివరకు తొలగింపు చర్యలు తీసుకున్నామన్నారు. విధుల నుంచి తొలగించిన వారిలో కొందరు చాలా కాలంగా ఆస్పత్రులకు రాకపోవడం బయటపడింది. ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఓ అసోసియేట్ ప్రొఫెసర్ 2020 ఫిబ్రవరి నుంచి విధులకు హాజరుకావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరు 2022 నుంచి కూడా విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ట్యూటర్లలో ఒకరు ఏకంగా ఏడేళ్లుగా విధులకు రాకపోవడం సంచలనంగా మారింది. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన వైద్యులు ఈ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కొందరు వైద్యులు సొంత వ్యాపకాలు, ప్రైవేట్ ప్రాక్టీసులు చూసుకుంటూ ప్రభుత్వ విధులకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రెగ్యులర్ నియామకాల ద్వారా ప్రభుత్వ సేవల్లో చేరినప్పటికీ.. కొందరు ఆస్పత్రులకు రాకుండా వేతనాలు పొందుతున్నారన్న ఫిర్యాదులు చాలా కాలంగా వస్తున్నాయి. దీనివల్ల బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం భావించింది. ప్రత్యేకంగా మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివేదికలు రావడంతో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై మంత్రి సీరియస్ కావడంతో డీఎంఈ అధికారులు పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి హాజరు వివరాలు తెప్పించారు. ఎవరు ఎంతకాలంగా విధులకు దూరంగా ఉన్నారు? ఎవరికి నోటీసులు ఇచ్చారు? ఎవరెవరు స్పందించారు? అనే అంశాలపై ప్రత్యేక జాబితా సిద్ధం చేశారు. తర్వాత నిబంధనల ప్రకారం తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా చర్యలు ప్రస్తుతం తొలగించిన 51 మందిలో ప్రొఫెసర్లు లేరు. అయితే దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొత్తం ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘకాలంగా గైర్హాజరైనట్లు గుర్తించగా.. నోటీసుల తర్వాత ఇద్దరు తిరిగి విధుల్లో చేరినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిపై చర్యలకు రంగం సిద్ధమవుతోందిఇంకా ఏడాది పూర్తి కాకపోయినా దీర్ఘకాలంగా విధులకు రాని మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోలు జారీ చేశారు. వీరిలో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. ఇప్పటికే 11 మంది వైద్యులు నోటీసుల తర్వాత తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే హాజరుకాకపోతే.. ఏడాది గడువు దాటిన తర్వాత వారిపైనా ఉద్వాసన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. "బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించం" విధుల నిర్వహణలో అలక్ష్యం, నిర్లక్ష్యం సహించబోమని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉంటారని.. ఇష్టానుసారంగా విధులకు దూరంగా ఉండటం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు. "ప్రభుత్వ సేవలో ఉంటూ విధులకు హాజరుకాకపోవడం అనేది చిన్న విషయం కాదు. రోగులకు నష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? బాధ్యతారాహిత్యాన్ని ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు" అని మంత్రి స్పష్టం చేశారు. ఒకవైపు గైర్హాజరు వైద్యులపై చర్యలు తీసుకుంటూనే.. మరోవైపు ఖాళీల భర్తీపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. జీరో వేకెన్సీ పాలసీ కింద వెంటనే నియామకాలు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటోంది. బోధనాసుపత్రుల్లో వైద్యులు, అధ్యాపకుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ తాజా చర్యలతో బోధనాసుపత్రుల్లో డ్యూటీలకు గైర్హాజరు అయ్యే వైద్యుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. ఇకపై విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

# మురిగిపోతున్న కేంద్రనిధులు

**విజయవాడ :** కేంద్ర నిధులను సకాలంలో వినియోగించకపోవటంతో ఏపీ భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిక పథకాల ద్వారా కేంద్రం ఏపీకీ రూ.15031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం 9980 కోట్లు మాత్రమే వినియోగించుకున్నారు. సకాలంలో సక్రమంగా వినియోగించుకోకపోవటంతో రూ.5000 కోట్లకుపైగా నిధులు మురిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిక పథకాలు (సీఎస్ఎస్) కింద అందిన నిధులలో సక్రమంగా వినియోగించని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.5000 కోట్లకు పైగా కోల్పోయింది. ఈ నేపథ్యంలో కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగాలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించటంపై దృష్టి పెట్టాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 79 పథకాల కింద రాష్ట్రానికి రూ.15,031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం రూ. 9980 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.15,031 కోట్లు కేటాయించిందన్న ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్.. ఇందులో రూ. 11,465 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్రం చేసిన మొత్తం కేటాయింపులో దాదాపు 76 శాతానికి సమానంగా వెల్లడించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు సకాలంలో విడుదలైనప్పటికీ, రాష్ట్రం కేవలం రూ. 9,980 కోట్లను మాత్రమే వినియోగించుకోగలిగిందని.. పలు పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిధుల గడువు ముగిసిందని వివరించారు. బడ్జెట్ అంచనాల్లో మార్పులు, నాలుగో త్రైమాసికంలో నిధులు విడుదల కాకపోవటం, కొన్ని శాఖలలో తక్కువగా నిధుల వినియోగం, కేంద్రానికి పంపించిన బిల్లుల తిరస్కరణ వంటి కారణాలతోనే నిధులు కోల్పోయినట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని.. ఇలాంటి లోపాలు జరగకూడదని అధికారులను హెచ్చరించారు. అలాగే, ఖర్చులను నిశితంగా పర్యవేక్షించడం, బిల్లులను సకాలంలో సమర్పించడం తప్పనిసరని స్పష్టం చేశారు. ఇక నిధుల వినియోగంలో న్యాయ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలు, ఉన్నత విద్య విభాగం ముందున్నాయి. జిల్లాల సంగతికి వస్తే అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు 99 శాతం నిధుల వినియోగంతో అన్నింటి కంటే ముందున్నాయి. ఇక అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాలు నిధుల వినియోగంలో వెనుకబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న నిధులలో అధిక భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి పోషణ, అంగన్‌వాడీ సంబంధిత పథకాలకు చెందినవేనని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ తెలిపారు. మార్చి 2026 చివరి వారంలో సమర్పించిన రూ. 828 కోట్ల విలువైన బిల్లులు సాంకేతిక లోపాల కారణంగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో నిధుల కొరత వల్ల తిరస్కరించారని వివరించారు. నిధుల వినియోగంలో వెనుకబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న నిధులలో అధిక భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి పోషణ, అంగన్‌వాడీ సంబంధిత పథకాలకు చెందినవేనని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ తెలిపారు. మార్చి 2026 చివరి వారంలో సమర్పించిన రూ. 828 కోట్ల విలువైన బిల్లులు సాంకేతిక లోపాల కారణంగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో నిధుల కొరత వల్ల తిరస్కరించారని వివరించారు.

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే నో గ్యాస్ సబ్సిడీ!

-మొదటిపేజీ తరువాయి

కంపెనీలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. కొన్ని రోజులుగా పన్ను వర్తించే వార్షికాదాయం రూ. 10 లక్షలు దాటిందని, దీంతో మీరు ఎల్పీజి సబ్సిడీకి అర్హులు కాదంటూ ఇండేన్, హెచ్?పీసీఎల్? వంటి ఆయిల్ కంపెనీల పేరుతో గ్యాస్ వినియోగదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఆయిల్ కంపెనీలు ఫోన్‌లకు పంపిన మెసేజ్‌లపై ఏడు రోజులలోగా వివరణ ఇవ్వకపోతే గ్యాస్ సబ్సిడీని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఓ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి పలువురు గ్యాస్ వినియోగదారులకు గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలనీ, లేదంటే 1800233555 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని మే 10 నుంచే మెసేజ్‌లు వస్తున్నాయి. కుటుంబంలో ఎవరికైనా పన్నువర్తించేలా వార్షికాదాయం రూ. పది లక్షల దాటితే గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదని అది చెబుతుంది. ఒకవేళ మీ కుటుంబ వార్షికాదాయం రూ.10 లక్షలు లేకపోతే మీరు ఇదే టోల్?ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు. మీ సమస్యను చెప్పవచ్చు. అపుడు మీ గ్యాస్ సబ్సిడీకీ అర్హత కోల్పోరు.

### ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీ నిలిపివేత

పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల ఇతర దేశాల నుంచి జరిగే గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. దీనివల్ల కమర్షియల్ గ్యాస్? ధరను మే 1 నుంచి ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు రూ.993 పెంచాయి. ఇలా 2026లో మొత్తం మూడుసార్లు పెంచాయి. పెరుగుతున్న నష్టాలను తగ్గించడానికి గ్యాస్ గృహ వినియోగదారుల్లో మొదట్లో ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీని నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్? సిలిండర్లపై రూ. 40 సబ్సిడీ అందిస్తోంది.

### నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు

సబ్సిడీ నిలిపివేయడానికి ఓఎంసీలు ఐటీ రికార్డులను ఆధారంగా చేసుకుంటున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం "గివ్ ఇట్ అప్" పేరుతో స్వచ్ఛందంగా వారే గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరింది. దీనికి పలువురు సహకరించి సబ్సిడీని వదులుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయిల్ కంపెనీలే నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

### వీరి రేషన్‌కార్డులు తొలగింపు

కేంద్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్? పొందుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆదాయపు పన్ను చెల్లించే సమాచారాన్ని రేషన్?కార్డుదారుల ఆధార్ సంఖ్య, ఈకేవైసీ వివరాలతో విశ్లేషిస్తోంది. దీనితోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారి రేషన్?కార్డులను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్?లో సబ్సిడీని తీసే ప్రక్రియను ప్రారంభించింది.

### గ్యాస్ అందుబాటులో లేక ఇబ్బందులు

కమర్షియల్ గ్యాస్ కొనుగోలు చేసే స్థోమత లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాన్ని మూసివేసుకోవడమే మార్గంగా భావిస్తున్నారు. కొందరు ఇప్పటికే దుకాణాలు మూసేశారు. గ్యాస్?ను అధిక ధరలకు కొనుగోలు చేయలేక ప్రైవేటు హాస్టల్స్ యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీజీ హాస్టల్స్?లో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాలని యజమానులు భావిస్తున్నారు.

### టిఫిన్‌లపై అధిక వసూలు

గ్యాస్ కొరత కారణంగా దోశ, ఇడ్లీ, వడలపై అదనంగా రూ. 5 నుంచి రూ.10 వరకు ఎక్కువ నగదును వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఒక్క టిఫిన్?కే రూ.45 నుంచి 50 ఖర్చు అవుతున్నాయి. టిఫిన్‌ల ధరలకు సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా ఉంది. కొన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు పెంచడం వల్ల నగదు ఇబ్బందిగా ఉంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే చదువులు ఇక ముందుకు కొనసాగలేవంటూ వాపోతున్నారు.

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు అరికట్టాలి

-మొదటిపేజీ తరువాయి

నుంచి 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు వచ్చినట్టు అధికారులు వివరించారు.

### ఆర్థిక, సైబర్ నేరాలపై చర్యలు

ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ అతిపెద్ద ఆర్థిక నేరంగా మారిందని సీఎం దృష్టికి తెచ్చారు. ఏపీలో ఇప్పటి వరకూ సైబర్, ఆర్థిక నేరాల్లో 652 కోట్ల మేర కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం- బ్యాంకర్లతో కలిసి 116 కోట్ల పైచిలుకు మొత్తాన్ని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడగలిగామని చెప్పారు. పిషింగ్, విషింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు మోసాలు, ఆన్ లైన్ లోన్ ఫ్రాడ్స్ సహా డిజిటల్ అరెస్టుల్లో బాధితులు సొమ్మును కోల్పోతున్నట్టు వెల్లడించారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నివారణకు మరిన్ని చర్యలను తీసుకోవాలని సైబర్ నేరాలపై సాధారణ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం పేర్కొన్నారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర స్థాయిలో సీఐడీ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పని చేస్తోందని అధికారులు సీఎంకి వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలలో సైబర్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్?లు హాజరయ్యారు. సమీక్షలో ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కెపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి

-మొదటిపేజీ తరువాయి

అధికంగా ఉన్నా యని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల 5 వేలకు పైగా బుకింగ్స్ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన డిస్ట్రిబ్యూటర్లపై అవసరమైతే సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు.

### అక్రమ రవాణాపై పీడీ యాక్టు

గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.




గోదాములు, రేషన్ దుకాణాల నుంచే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.

### సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం

పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.చే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.**సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం**
పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

## - ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు



పులివెందుల కదిలించే వార్త మే 13

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి,మధు,గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్ధ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ను సందర్శించడం



వేముల కదిలించే వార్త మే 13:

వేంపల్లి కమ్యూనిటీ లీడర్ షిప్ వర్కుషాపు లో భాగంగా సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో వేంపల్లి రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ దారులకు సమాజ నాయకత్వము పై రెండు రోజులు వర్కుషాప్ నిర్వహించబడినది . అందులో భాగంగా బుధవారం రైతులందరితో కలిసి వేముల మండలం లోని తుమ్మలపల్లి మరియు మబ్బుచింతలపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ను సందర్శించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్దతిలో అరటి లో అంతర పంటలుగా మిరప, బంతి పూలు వేయటం వల్ల అదనపు ఆదా యం ఆర్జించవచ్చని , భూమి సంరక్షణ కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఎస్ ఏ సలహాదారు శిరీష్ జోషి, శివార్జున రెడ్డి, ఏపీ స్టేట్ టీం, రైతులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో వైకాపా నాయకులు



**పులివెందుల కదిలించే వార్త మే 13**

పులివెందుల లోని ఏ ఎం ఏ ఫంక్షన్ హాల్ నందు ఎర్రంరెడ్డి పల్లెకు చెందిన చప్పిడి వారి వివాహ వేడుకలకు వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులకు ఆశీర్వ చనాలు అందించారు. ఎర్రం రెడ్డి పల్లెకు చెందిన చప్పిడి క్రిష్ణారెడ్డి,లక్ష్మిదేవి ల కుమారుడు చప్పిడి రాజ శేఖర్ రెడ్డి, సుమిత్ర ల వివాహానికి పులివెందుల మాజీ మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మునిసిపల్ చెర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప తదితరులు హాజరై వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చప్పిడి వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అవోపా వ్యవస్థాపకులు కీ.శే.కెఆర్. కృష్ణయ్య చెట్టి 127వ జయంతి వేడుకలు.



వేంపల్లె కదిలించే వార్త మే 13

వేంపల్లెలో ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కీ.శే.కెఆర్. కృష్ణయ్య చెట్టి 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్ తెలిపారు.బుధవారం వేంపల్లెలోని అమ్మవారిశాల కార్యాలయంలో అవోపా వ్యవస్థాపకులు కీ.శే.కెఆర్. కృష్ణయ్య చెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కార్యవర్గ సభ్యులు మాట్లాడారు సేవే లక్ష్యంగా అవోపా సంస్థ స్థాపించారని తెలిపారు.ఆర్యవైశ్య పేదల అభ్యున్నతికి అవోపాసంస్థ ను ఏర్పాటు చేశారని తెలిపారు.నేటికి ఆయన ఆశయానికి అనుగుణంగా వేంపల్లెలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమాజంలో ఇతర వర్గాల వారికి కూడా వైద్య సేవలను మరయు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

# నిరాశ్రయులకు పండ్లు పంపిణీ



పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 13

పులివెందుల నగరిగుట్ట పట్టణ ప్రాథమిక ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుమార్తె నేసే మౌనిక ప్రథమ వర్ధంతి సందర్బంగా నగరిగుట్టలోని నిరాశ్రయుల ఆశ్రమం లోని వృద్దులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, తండ్రి సురేష్,చెల్లెలు నేసే స్వరూప ల చేతులమీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాఘవేంద్ర రెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# చీని తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

## - ఉద్యానవన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి

లింగాల,కదిలించే వార్త మే 13

లింగాలమండల పరిధిలోని కామసముద్రం, అంకెవానిపల్లి, బోనాల గ్రామాలలోని చీని తోటలను కేంద్రియ సమగ్ర సస్యరక్షణ కేంద్రం శాస్త్రవేత్తలు స్థానిక ఉద్యానవన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. . ఈ ప్రాంతంలోని చీని తోటల్లో గత కొన్ని సంవత్సరాలుగా పొలుసు పురుగు అధికంగా వ్యాప్తి చెంది చీని తోటలను నష్టపరచడం జరిగినది. ఈ సంవత్సరం మండల పరిధిలోని పలు చీని తోటల్లో ఈ పొలుసు పురుగు యొక్క ఉధృతిని సర్వే చేయడానికి విజయవాడ శాస్త్రవేత్తలు పలు గ్రామాల్లో చీనితోటలను పరిశీలించారు. ఈ పొలుసు పురుగులు మొక్క యొక్క కాండం మీద తెల్లగా ఉండి రసం పీల్చటం వలన త్వరగా బేరడు చీలి, చెట్లు వాడు పట్టడం తో పాటు కాండం మీద "పైటాఫ్థెర" అనే బంక శిలీంద్రనాసిని ఏర్పడుతుంది. దీని వలన చెట్టు వేరు వ్యవస్థ మరియు ఎదుగుదల మందగించటంతో చెట్లు మరణించడం జరుగుతుంది అని వివరించారు. చీని చెట్లు దెబ్బ తినకుండా ఉండాలంటే రోజుకు 60 లీటర్ల మించి నీరు ఇవ్వకూడదని, వీటి నివారణకు గొనె సంచితో కాండం లేద చెట్ల బేరడు పై బాగా రుద్దాలి ఆ తర్వాత "భూప్రొఫెజైన్" లీటర్ నీటికి 2.5 మిల్లి లీటర్లు మరియు "బేనోల్ ఆయిల్" ఒక లీటర్ నీటికి 10 మిల్లి లీటర్ల చొప్పున కలుపుకొని పిచికారీ చేసుకున్నట్లయితె పోలుసు పురుగును నివారించవచ్చని తెలియజేశారు. ట్రైకోడెర్మా మరియు సూడోమోనస్



ద్రావణాన్ని సంవత్సరానికి రెండు సార్లు భూమిలో తేమ ఉన్నప్పుడు పోసినట్లైతే వేరు కుళ్ళు రోగాన్ని నివారించుకోవచ్చని కేంద్ర బృంద ప్రతినిధులు వివరించారు. ఈకార్యక్రమంలో ఉద్యన శాఖ అధికారి జి. రాఘవేంద్ర రెడ్డి, ఆయా గ్రామాల రైతుసేవా కేంద్ర సిబ్బది విజయవాడ నుండి ఎమ్ పి గోస్వామి, జాయింట్ డైరెక్టర్ ఎంటమాలజీ,కె వి చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎంటమాలజీ,పి మను ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంయుక్త సర్వే నిర్వహించి చీని తోటలు పరిశీలించడం జరిగినది.

# ఘనంగా ముగిసిన శ్రీమద్భాగవత సప్తహ పఠన మహోత్సవం





**పులివెందుల కదిలించే వార్త మే 13:** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల పట్టణంలోని రింగురోడ్డు సమీపంలో వెలసిన శ్రీ కృష్ణ ఆలయంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న శ్రీమద్భాగవత సప్తహ పఠన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా ముగిసింది.పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమం ప్రముఖ దాతల తులసీశ్వర రెడ్డి మరియు సాయిత్రమ్మ దంపతుల ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడింది.?గత ఏడు రోజులుగా భక్తులకు,పండితులకు ఉదయం,మధ్యాహ్నం మరియు రాత్రి సమయాల్లో అల్పాహారం,భోజన వసతులు కల్పించారు. భాగవత పారాయణం చేసిన పండితులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.బుధవారం ఉదయం 11 గంటలకు మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మహిళలు కల శాలను ధరించి ఆలయం చుట్టూ ప్రదర్శన చేపట్టారు.ఓం నమో భగవతే వాసుదేవాయ అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలోభాగవత భక్త సమాజానికి చెందిన సభ్యులు గొందిపల్లి నారాయణరెడ్డి (సమాజం సలహాదారుడు)?డి.గంగిరెడ్డి (సమన్వయకర్త) తొందూరు నారాయణరెడ్డి(కార్యనిర్వాహకుడు) కె.కె.కొట్టాల రంగనాథం (కార్యదర్శి) తాళ్ళపల్లి గురురెడ్డి వడ్డెమాను రామలింగారెడ్డి (స్వామి గుడి నిర్మాత)?యాగంటి బాలకృష్ణారెడ్డి (మీడియా కన్వీనర్)?వీరితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# మహిళలు ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని రాణించాలి

## - ఖాతాదారులకు మెరుగైన సేవలే ప్రామాణికం కావాలి

## - సాయి లక్ష బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో వైయస్ మనోహర్ రెడ్డి






పులివెందుల కదిలించే వార్త మే 13

మహిళలు ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని తమ వ్యాపార రంగంలో రాణించాలని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రామాణికం కావాలని సాయి లక్ష బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని పార్లపల్లి రోడ్డులో బుధవారం చర్మ సౌందర్య నిపుణురాలు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సాయి లక్ష బ్యూటీ పార్లర్ ని మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ పార్లర్ ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని యజమానురాలు లక్ష్మీప్రసన్నని అభినందించి ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకొని తమ వ్యాపార రంగంలో మరింత రాణించాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు మరియు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి, విశాఖపట్నంలు 'ఐకానిక్ టూరిజం హబ్స్'గా అభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

- తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్ధన
- ఏపీలో కొత్త పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట..పారిశ్రామిక హోదాతో పర్యాటకానికి ఊతం..ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- తిరుపతిలో 6 భారీ స్టార్ హోటళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు...ఎకో,అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు.
- తిరుపతి, రాయలసీమను పర్యాటక హబ్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం
- తిరుపతి రీజియన్‌లోని పర్యాటక ప్రాంతాల స్థితిగతులపై నేడు జిల్లా పర్యాటక శాఖ అధికారులతో కీలక సమీక్ష..పాల్గొననున్న మంత్రి దుర్గేష్..హోటల్ రీజెంట్ దేవరాయకు శంకుస్థాపన చేయనున్నామని వెల్లడి

**తిరుమల కదిలించే వార్త 13** మేతిరుమలలో శ్రీవారి తిరుపతిని ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. భక్తులకు కేవలం దర్శనమే కాకుండా, ఆధ్యాత్మిక అనుభూతిని పెంపొందించేలా ఎకో మరియు అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామన్నారు. బుధవారం ఉదయం మంత్రి దుర్గేష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నిడదవోలు నియోజకవర్గ నేతలతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ కి టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన మంత్రి దుర్గేష్ "తెల్లవారుజామునే ఆ శ్రీనివాసుని దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకోవడం జన్మధన్యంగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నాను" అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, తిరుపతిలో అధునాతన వసతులు, స్టార్ హోటళ్ల నిర్మాణానికి ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో తిరుపతి, విశాఖపట్నం నగరాలను అంతర్జాతీయ స్థాయి 'ఐకానిక్ టూరిజం హబ్స్'గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాయలసీమను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు నూతన పర్యాటక విధానం 2024-29ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే తిరుపతిలో సుమారు ఆరు 'స్టార్ హోటళ్ల' నిర్మాణానికి పీపీపీ విధానంలో ప్రతిపాదనలు వచ్చాయని వెల్లడించారు.తిరుపతికి వచ్చే భక్తులు కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా, 2-3 రోజుల పాటు ఇక్కడే బస చేసేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు. ఇందుకోసం తిరుపతి పరిసర ప్రాంతాల్లో ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడం కోసం ఎకో టూరిజం, సాహస క్రీడలు ఏర్పాటుచేస్తూ అడ్వెంచర్ టూరిజం వంటి వినూత్న అంశాలను అభివృద్ధి చేస్తామన్నారు .పర్యాటకులు ఇక్కడ ఎక్కువ కాలం గడిపేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక స్వర్గధామంగా మారుస్తామని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు బాపట్ల పర్యటన ముగించుకుని



తిరుపతి చేరుకున్న మంత్రి దుర్గేష్ కి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా తిరుపతి రీజియన్‌లోని పర్యాటక ప్రాంతాల స్థితిగతులపై జిల్లా పర్యాటక శాఖ అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశంలో క్షేత్రస్థాయి అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అదే విధంగా హోటల్ రీజెంట్ దేవరాయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.ఏపీని ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న తులసి రెడ్డి.

వేంపల్లె కదిలించే వార్త మే 13

శ్రీ వీరాంజనేయ స్వామి వారి కుంభాభిషేక మహోత్సవంలో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అతి ప్రాచీనమైన, పరమ పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రమని,పాపాఘ్ని నది కుడి గట్టున శేషాచల పర్వత శ్రేణులలో నిర్మించబడిందని అన్నారు. పాపాఘ్ని నది పరమ పవిత్రమైనదని, అందులో ఐదు ప్రదేశాలు మరింత పవిత్రమైనవని పురాణాలు చెబుతున్నాయన్నారు. జన్మస్థానమైన నందికొండ, వాయు క్షేత్రంగా పేరుగాంచిన గండి క్షేత్రం, కేశవ తీర్థంగా పేరుగాంచిన పావురాల గుట్ట,భాస్కర క్షేత్రం గా పేరుగాంచిన సంగమేశ్వర దేవస్థానం, పాపాఘ్ని పెన్నా నదిలో కలియు చోటు పరమ పవిత్రమైన స్థలాలని పురాణాలు చెబుతున్నాయి. అటువంటి పవిత్ర స్థలాలలో ఒకటైన వాయు క్షేత్రం వద్ద గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిర్మించబడింది.ప్రాచీన కాలంలో వాయుదేవుడు ఇక్కడ నివసించేవాడని అందువలన ఈ ప్రాంతానికి వాయు క్షేత్రం అని పేరు. రావణ సంహారం అనంతరం శ్రీరామచంద్రుడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వెళ్లేటప్పుడు వాయుదేవుని ఆహ్వానం మేరకు ఒకరోజు శ్రీరామచంద్రుడు ఇక్కడ ఉన్నాడని, ఆ సమయంలో ఆంజనేయుడు తనకు చేసిన సహాయానికి కృతజ్ఞతా భావంగా తన కోదండటంతో శేషాచల పర్వతశ్రేణుల్లోని ఒక రాతి ఫలకం మీద ఆంజనేయుని చిత్రాన్ని గీశాడు అని ప్రతీతి.ఇక్కడ పాపాఘ్ని నదికి అడ్డంగా వాయుదేవుడు బంగారు మకర తోరణం తో శ్రీరామచంద్రుని ఆహ్వానించాడని, ఇప్పటికీ ఆ తోరణం అలాగే ఉందని, పుణ్యాత్ములకు తాము చనిపోయే ముందు ఇది కనిపిస్తుందని,ఆ విధంగా అప్పటి కడప జిల్లా కలెక్టర్ సర్ థామస్ మన్రో కి ఈ బంగారు తోరణం కనిపించిందని, తర్వాత కొద్ది రోజులకే ఆయన స్వర్గస్తులై మోక్ష ప్రాప్తి పొందాడని కడప కైఫీయతుల్లో లిఖించబడింది. అటువంటి ప్రశస్తమైన దేవస్థానం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం. వీరాంజనేయుని కరుణాకటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై ప్రసరించాలని తులసిరెడ్డి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు సభ్యుడు రామచంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చాగలేటి వెంకటేశు, కుమారి వర్ణిక లక్ష్మి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.



**గంగమ్మ తల్లిని దర్శించుకున్న తులసి రెడ్డి.**

వేంపల్లె మండలం, అయ్యవారిపల్లి శ శ్రీ గంగమ్మ తల్లి నూతన విగ్రహ మరియు ధ్వజ, శిఖర ప్రతిష్ట మహోత్సవంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు రామగంగి రెడ్డి,రామ సుబ్బారెడ్డి, పాపిరెడ్డి, పాలేటి రెడ్డి,వెంకట్రామిరెడ్డి,రవిశంకర్ రెడ్డి,వెంకటరమణారెడ్డి, రెడ్డయ్య తదితరులు తులసి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అయ్యవారిపల్లి గ్రామ దేవత గంగమ్మ తల్లి కరుణాకటాక్ష వీక్షణాలు ప్రజలపై ప్రసరించాలని తులసి రెడ్డి ప్రార్థించారు.

# దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 13 మే

తిరుపతిలో పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్రఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి వీర పాండ్యన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ రిజిస్టర్లు, మరియు ఇతర ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు.సిబ్బంది యొక్క ముఖ ఆధారిత హాజరును ఆన్లైన్లో తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే అన్ని కార్యక్రమాల పనితీరు మరియు ప్రగతిని వైద్యాధికారి మరియు సిబ్బందితో సమీక్షించి ఆన్లైన్లో తనిఖీ చేశారు. కార్యక్రమాల అమలు మరియు రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేసి డేటానంతటిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్లికేషన్లలో ఎంటర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెల్వియా , డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, సి హెచ్ ఓ రత్నాకర్,డిపిఓ ప్రకాష్,దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉదయశ్రీ మరియుసిబ్బంది పాల్గొన్నారు.



# గండి వీరాంజనేయ స్వామిని దర్శించిన జిల్లా కలెక్టర్.



గండి కదిలించే వార్త మే 13

బుధవారం చక్రాయిపేట మండలం గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు అత్యంత వైభవంగా పూర్తయిన నేపథ్యంలో కడప జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ గండి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆశీర్వాదాలు అందించి గౌరవ పూర్వకంగా దేవస్థాన కండువా, పూలమాల వేసి ప్రధాన ఆలయంలో ప్రత్యేక అర్చనలు,చేయించిన తీర్పుతాధిపతి విద్యాశంకర్ భారతి స్వామి



స్వామీజీ,ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం ప్రత్యేక అర్చనలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన చేయడం జరిగింది. తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం దేవస్థాన చరిత్ర ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట హాజరైన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ, డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, ఆలయ చైర్మన్ కల్లూరి వెంకట స్వామి, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు

# పాఠశాలలు తెరిచేలోపే కిచెన్ షెడ్ల నిర్మాణం పూర్తి కావాలి.

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.**

వేంపల్లె కదిలించే వార్త మే 13 కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పులివెందుల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రధానంగా పాపాఘ్ని నది పరివాహక ప్రాంతంలో చేపట్టిన భారీ తాగునీటి పైప్‌లైన్ ప్రాజెక్టు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సుమారు 300 గ్రామాలకు దాహార్తిని తీర్చే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా పైప్‌లైన్ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అనంతరం చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో నిర్మాణంలో ఉన్న స్మార్ట్ కిచెన్ షెడ్లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికే ఈ షెడ్లు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ నిర్మాణంలో అవసరమైన మార్పులు, చేర్పులపై ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వంట నిర్వాహకులతో మాట్లాడిన ఆయన.పరిసరాల పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని హెచ్చరించారు. ఈ పర్యటనలో చక్రాయపేట, వేంపల్లె మండలాల అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల పురోగతిపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను అదేశించారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- రూ.53 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**- 13 మంది నిందితులు 22 కేసుల్లో**

పులివెందుల డిఎస్పి బి.మురళి నాయక్

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త మే 13:కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పులివెందుల పోలీసులు వివిధ దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసి ముఠా వద్ద నుంచి సుమారు రూ.53,01,700/- విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పులివెందుల డిఎస్పి వి మురళి నాయక్ తెలిపారు.? బుధవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,పోలీసులు ముగ్గురు వేర్వేరు రకాల నేరగాళ్ల నుండి 19 ?మోటార్ సైకిళ్లు వాహనాలు (విలువ రూ.18,15,000/-),నగదు రూ. 2,79,000/-,వెండి 1 కేజీ వెండి వస్తువులు (విలువ రూ.2,80,000/-),బంగారం 194 గ్రాముల బంగారు ఆభరణాలు (చైన్ స్నాచింగ్ ద్వారా 91 గ్రాములు, బంగారు షాపులో 103



(గ్రాములు),?మొబైల్ ఫోన్లు 2 సెల్ ఫోన్లు (విలువ రూ. 50,000/-) వాటిని రికవరీ చేసి ?మొత్తం 13 మంది నిందితులను 22 కేసుల్లో అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నరకలపేట నాగ భాష, బూసుపాటి కుమార్,గుండ్ల గంగయ్య,షేక్ హుస్సేన్, మరియు మలికె విజయ్ లు మోటార్ సైకిల్



దొంగతనాలకు పాల్పడ్డారని,చోటు కుమార్ (బీహార్) మరియు రవిప్రసాద్ (రాజస్థాన్)లు చైన్ స్నాచర్లని, సాగబాలి నారాయణమ్మ మరియు సాగబాలి ఉమాదేవి లు బంగారు షాపు లో మతనాలు చేశారని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పులివెందుల ఎస్ డి పి ఓ బుక్కే మురళి నాయక్ ,అర్బన్ సీఐ కె. శ్రీరామ్, మరియు ఎస్ఐ లు మధుసూదన్ రెడ్డి,ఎల్.తిమ్మోతి లను మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృషభ చలేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్.

**- దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కే.సుభాష్**



వేంపల్లె కదిలించే వార్త మే 13

బుధవారం మధ్యాహ్నం 1.00 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దుల కొండ దేవస్థానం) న కు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగినది అని అన్నారు.ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించడం జరిగినది అని తెలిపారు. అనంతరం కమిషనర్ దేవస్థానం యొక్క విశిష్టతను, స్థల పురాణం గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది అని దేవస్థానం నందు ఎద్దుల కొండపై చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందించవలసినదిగా కోరగా వెంటనే దేవాదాయ శాఖ స్థపతి కు మరియు జిల్లా దేవాదాయ శాఖ అధికారి శంకర్ బాలాజీకి ఆదేశాలు జారీ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ పివి రమణ, రిటైర్డ్ దేవదాయ శాఖ డి ఈ గంగయ్య ,జిల్లా దేవదాయ శాఖ కార్యాలయం పర్యవేక్షకులు జీ.రమణమ్మ, పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాణ అధికారి శ్రీ కృష్ణా నాయక్ మరియు కడప డివిజన్ దేవాదాయశాఖ తనిఖీదారులు శివయ్యమరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు అని తెలియజేశారు.

## గండి క్షేత్రంలో వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవాలు.

**- సతీసమేతంగా పాల్గొన్న అజ్జుగుట్టు రఘునాథరెడ్డి.**




గండి కదిలించే వార్త మే 13

గండి క్షేత్రంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరుగుతున్నాయి. ఈ పుణ్యకార్యంలో భాగంగా వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తన సతీసమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో పుష్పగిరి పీఠాధిపతి అభినవ విద్యాభారతి తీర్థ స్వామి వారు భక్తులకు అందిస్తున్న ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని రఘునాథరెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో ఆలకించారు.?ఈ మహోత్సవంలో గండి పీఠాధిపతులతో పాటు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు. వీరందరూ కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేడుకలను పర్యవేక్షించారు. పీఠాధిపతుల ఆశీస్సులు, ప్రముఖుల రాకతో గండి క్షేత్రం భక్తుల కోలాహలంతో సందడిగా మారింది.

## తెలుగు గడ్డ గర్వించదగ్గ రీతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి తనయుడి ప్రతిభ

**- రెండు అగ్రదేశాల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసే లైసెన్స్ సాధించిన సాయి శ్రీనివాస్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త మే 13:


తెలుగు గడ్డ గర్వించదగ్గ రీతిలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు.కేవలం 25 ఏళ్ల వయస్సులోనే అటు భారతదేశంలో,ఇటు అమెరికాలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసే అధికారిక లైసెన్స్‌ను పొంది రికార్డు సృష్టించారు.ప్రస్తుతం టి ఎన్ ఎస్ యాప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలందిస్తున్న సాయి శ్రీనివాస్ రెడ్డి విద్యాపరంగా తన ప్రతిభను చాటుకున్నారు.అత్యంత కఠినమైన అమెరికా న్యాయ పరీక్షల్లో (ఢ్థుతీ జుఇఖఎ) తన మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు.దీనితో అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో లైసెన్స్ పొందిన అటార్నీగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.అతి పిన్న వయస్సులోనే రెండు అగ్రదేశాల్లో న్యాయవాదిగా గుర్తింపు పొందడం పట్ల స్థానికులు మరియు తెలుగు సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది.రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే,అంతర్జాతీయ వేదికపై తెలుగు వారి సత్తా చాటిన సాయి శ్రీనివాస్ రెడ్డిని పలువురు ప్రముఖులు అభినందించారు.ఆయన సాధించిన ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## మహా కుంభాభిషేకం లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు.



వేముల కదిలించే వార్త మే 13 ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి ఆంజనేయస్వామి దర్శించుకున్న టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి. రాయలసీమకి తలమానికమైన గండి ఆంజనేయ స్వామి గుడి పునః ప్రతిష్ట కార్యక్రమాలు గత నాలుగు రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం గండి క్షేత్రానికి వెళ్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.

# కమల్ అమృత్ వాణి-134



ధర్మమార్గే స్థితో నిత్యం నరో న వ్యథతే క్వచిత్ ।
అధర్మపథగామీ తు శాంతిం నైవాధిగచ్ఛతి ॥

తాత్పర్యం. ధర్మం మనిషికి రక్షణగా నిలుస్తుంది.న్యాయపథంలో నడిచినవాడు భయపడాల్సిన అవసరం ఉండదు.అధర్మం తాత్కాలిక లాభం ఇవ్వవచ్చు.కానీ అది శాంతిని దూరం చేస్తుంది.ధర్మం విశ్వాసాన్ని పెంచుతుంది.నిజాయితీ గౌరవాన్ని తెస్తుంది.ధర్మబద్ధ జీవనం సమాజానికి ఆదర్శం.ధర్మమే శాశ్వత రక్షణ.-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# మంత్రి నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు

- రాంనగర్, శ్రీనగర్ కాలనీల్లో పసుపు తోరణాలు
- మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- భద్రతపై జిల్లా ఎస్పీ జగదీష్ నేరుగా సమీక్ష







**అనంతపురం, కదిలించే వార్త, మే 13 :**

ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు అనంతపురం నగరంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఇవాళ సాయంత్రం ఏడు గంటలకు నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న గల్లా టౌన్ షిప్ లో కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. సభా ప్రాంగణం, కార్యకర్తల గ్యాలరీలు వంటి వాటిని చూశారు. ఇటు జిల్లా ఎస్పీ జగదీష్ ఎమ్మెల్యే దగ్గుపాటి తో పాటు ఏర్పాట్లను, అక్కడ భద్రత చర్యలను పరిశీలించారు. గ్యాలరీలు, పార్కింగ్ స్థలం పరిశీలించి పోలీస్ సిబ్బందికి ఎస్పీ జగదీష్ తగిన సూచనలు చేశారు. మరోవైపు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు ఆదేశాలు ఇచ్చారు. ఇటు రాంనగర్ శ్రీనగర్ కాలనీతో పాటు నగరంలోని ప్రధాన కూడళ్లలో మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలుకుతూ భారీగా ఫ్లెక్సీలు వెలశాయి. సభా ప్రాంగణం మార్గంలోని రోడ్లన్నీ పసుపు మయంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. కార్యకర్తల సమావేశానికి కూడా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని చెప్పారు.

## ప్రతిరోజూ 15 నిమిషాలు కేటాయిస్తే ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చని తెలుసా?



ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన ..ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన, నిద్ర లేకపోవడం%ఔ% ఇవన్నీ సాధారణమే అవుతున్నాయి.కానీ వీటిని ఎదుర్కొనే మ్యాజిక్ మార్గం ఏంటంటే? యోగా! ముఖ్యంగా ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు). రోజుకి ఒక్క గంట కాలేదా, ఒత్తిడిగా ఉన్నప్పుడు 10-15 నిమిషాలు చేసినా మంచి ఫలితం ఉంటుంది. మనసు కూల్‌గా, శరీరం ఫ్రెష్‌గా ఉంటాయి. ఏ ఆసనాలు ఒత్తిడిని తగ్గిస్తాయో తెలుసుకుందాం.. పద్మాసనంయోగా మొదలు పెట్టేందుకు మొదటి ఆసనం ఇది. మామూలుగా కూర్చునే స్థితి. మార్నింగ్ టైంలో ఫ్రెష్ ఎయిర్ ఉన్న ప్లేస్‌లో కూర్చోండి. కాళ్లు క్రాస్‌లెగ్డ్‌గా పెట్టుకోండి. నిటారుగా కూర్చుని చేతులు మోకాళ్ల మీద పెట్టుకోవాలి. కళ్లు మూసుకుని ప్రాణాయామం చేయాలి. ఇది మనసుకి ప్రశాంతత ఇస్తుంది. శ్వాస తప్ప మరేమీ ఆలోచించకుండా చేస్తుంది. స్ట్రెస్ వచ్చినప్పుడు ఈ పోజ్‌లో కూర్చొని డీప్ బ్రీత్ తీసుకుంటే మనసు తేలికపడుతుంది.

# నారా లోకేష్ అనంతపురం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు








**అనంతపురం, కదిలించే వార్త, మే 13 :**

అనంతరం నియోజకవర్గ పర్యటనకు విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పరిశీలించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలి, పార్కింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ నారా లోకేష్ అనంతపురం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారని పూల నాగరాజు పేర్కొన్నారు.

## మార్నింగ్ లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తున్నాయా? కారణాలు ఇవే!



%నమ్ముశ్రీష్ట్ర ఝుతీవ%: మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు..శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి.చేతులు, కాళ్ళలో జలదరింపుకు కారణమేమిటి?చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ %దీ%12, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%1, విటమిన్ %జు%, విటమిన్ %దీ%9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ %దీ%12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చు.ఇది కూడా చదవండి: %ఖుర్బ ుఱజూం%: మీ ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఈ పనులు అస్సలు చేయకూడదు.. వాస్తు నిపుణుల హెచ్చరికమధుమేహం:మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది.కిడ్నీ ఫెయిల్యూర్ కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

# పరగడుపున ఉప్పు నీళ్లు తాగితే శరీరంలో ఏం మార్పులు జరుగుతాయో తెలుసా?



ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో ..ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో కూడా ఉంటాయి. శరీరంలో సోడియం స్థాయి తగ్గితే చాలా సమస్యలు ఎదురవుతాయి.అయితే రిఫైన్డ్? సాల్ట్? మన ఆరోగ్యానికి హానికరం. రిఫైన్డ్? ఉప్పు కాకుండా హిమాలయన్? సాల్ట్?, రాక్? సాల్ట్?, పింక్? సాల్ట్?, అన్?రిఫైన్డ్? సాల్ట్? వాడటం మంచిది. ఉప్పులోని అయొడిన్? థైరాయిడ్? పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే రోజూ పరగడపునే ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..ఎలా పనిచేస్తుంది..రోజూ పరగడపున ఒక గ్లాసు ఉప్పు కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇది శరీరానికి ఒక పవర్? బూస్టర్?లా పనిచేస్తుందంటున్నారు. ప్రాచీన కాలం నుంచీ ఉన్న ఈ చిట్కాని పాటించడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ఉప్పు నీరులో సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడతాయి. నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఉదయాన్నే ఉప్పు నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్యలు దూరమవుతాయి. జిమ్‌కి వెళ్ళేముందు తాగితే, వర్కౌట్ ఎనర్జీ డబుల్ అవుతుంది! పరిశోధనల ప్రకారం, ఈ ఎలక్ట్రోలైట్లు మన శరీరంలోని కణాలను రీచార్జ్ చేస్తాయి, ఫలితంగా మొత్తం రోజు ఫ్రెష్‌గా ఉంటాం. ఇది కేవలం ఒక డ్రింక్ కాదు.. శరీరానికి ఒక ఎనర్జీ బూస్టర్?లా పనిచేస్తుంది! ఉప్పు నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ (%ఎజశ్రీ%) ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణ ఎంజైమ్‌లను స్టిమ్యులేట్ చేస్తుంది. ఫలితంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది, పోషకాలు మెరుగ్గా శోషించబడతాయి. గ్యాస్ట్రిక్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఉప్పు నీరు శరీరంలోని మైక్రోస్కోపిక్ టాక్సిన్‌లను, ఫెకల్ మ్యాటర్‌ను ఫ్లష్ అవుట్ చేస్తుంది, ఇది నేచురల్ డిటాక్స్ మెథడ్?లా పనిచేస్తుంది! చర్మ సమస్యలు ఎక్జిమా, స్కిన్ పసోరియాసిస్ వంటివి తగ్గుతాయి, మినరల్స్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు, అలర్జీ వంటి శ్వాసకోశ సమస్యలకు ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. గొంతు నొప్పి ఉన్నప్పుడు ఉప్పునీటితో పుక్కిలిస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా బూస్ట్ చేస్తుంది, ఫలితంగా రోజువారీ ఇన్ఫెక్షన్‌లు తగ్గుతాయి.ఎలా చేయాలి..1 గ్లాసు గోరు వెచ్చని నీటిలో 1/4 టీస్పూన్ ఉప్పు కలిపి తాగాలి. హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా ఆన్-రిఫైన్డ్ సాల్ట్ ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఉదయం పరగడపునే తాగాలి. అయితే అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్న వాళ్లు ఉప్పు నీటి జోలికి పోకపోవడమే మంచిది. అధిక మోతాదులో తాగితే దుష్ప్రభావాలు కలుగుతాయి. కావున మితంగా తాగితేనే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పోషకాహారం, వ్యాయామం తప్పనిసరిగా అలవాటుగా మార్చుకుంటే ఎలాంటి అనారోగ్యం దరిచేరదు. పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే జారీ చేయబడినవి.. వీటిని మేం ధృవీకరించలేదు.. వీటిపై మీకు సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించండి.ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో ..ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో కూడా ఉంటాయి. శరీరంలో సోడియం స్థాయి తగ్గితే చాలా సమస్యలు ఎదురవుతాయి.అయితే రిఫైన్డ్? సాల్ట్? మన ఆరోగ్యానికి హానికరం. రిఫైన్డ్? ఉప్పు కాకుండా హిమాలయన్? సాల్ట్?, రాక్? సాల్ట్?, పింక్? సాల్ట్?, అన్?రిఫైన్డ్? సాల్ట్? వాడటం మంచిది. ఉప్పులోని అయొడిన్? థైరాయిడ్? పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే రోజూ పరగడపునే ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..ఎలా పనిచేస్తుంది..రోజూ పరగ డపున ఒక గ్లాసు ఉప్పు కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయంటు న్నారు నిపుణులు. ఇది శరీరానికి ఒక పవర్? బూస్టర్?లా పనిచేస్తుందంటున్నారు. ప్రాచీన కాలం నుంచీ ఉన్న ఈ చిట్కాని పాటించడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ఉప్పు నీరులో సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడతాయి. నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఉదయాన్నే ఉప్పు నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్యలు దూరమవుతాయి. జిమ్‌కి వెళ్ళేముందు తాగితే, వర్కౌట్ ఎనర్జీ డబుల్ అవుతుంది! పరిశోధనల ప్రకారం, ఈ ఎలక్ట్రోలైట్లు మన శరీరంలోని కణాలను రీచార్జ్ చేస్తాయి, ఫలితంగా మొత్తం రోజు ఫ్రెష్‌గా ఉంటాం. ఇది కేవలం ఒక డ్రింక్ కాదు.. శరీరానికి ఒక ఎనర్జీ బూస్టర్?లా పనిచేస్తుంది!

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా



ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ! బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా?

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్.

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!

మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ప్రవతీంశీఆుశ్రీ ాశీఅుఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్ఠంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7


**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ౌవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

## అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి



# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఝుఖ్ఝుఖ్‌ర్త్రుఝు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.


కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

## 90 కాస్ట్యూమ్స్‌లో

ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు.
అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా



# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్సయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్వీరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710